

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,30 జులై 2025

8 పేజీలు


### ఏడాదిలోనే రెట్టింపు స్థాయిలో

# సంక్షేమ పాలన

**కాజులూరు మండలంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్**



**కాజులూరు,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెట్టింపు స్థాయిలో సంక్షేమ పాలన అందించారని, ఇక మీదట కూడా మరింత రెట్టింపుగా సంక్షేమ పాలన కొనసాగుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం రామచంద్రపురం నియోజవర్గంలోని కాజులూరు మండలంలోని తిప్పరాజుపాలెం, అయితపూడి గ్రామాల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మంత్రి సుభాష్ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికితిరిగి ప్రజాసమస్యలు తెలుసు కుంటూ, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఆయా గ్రామాల్లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్‌అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. జగన్ రెడ్డి ఎన్నికల్లో ఓడిపోయినా కూడా రీకాల్ చంద్రబాబుకార్యక్రమం చేపట్టడం సిగ్గుచేటన్నారు .వైకాపాఇప్పటికే కాలగర్భంలో కలిసిపోయిందని ఎద్దేవా చేశారు.

ఐదేళ్లు దందాలు, అరాచకాలు, మోసాలు, ఆక్రమణలతో ప్రభుత్వ సమయాన్ని వృథా చేసింది చాలక,కూటమిప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. జగన్‌రెడ్డి ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినావారి ప్రయత్నాలు పలించవన్నారు.

- తరువాయి 2లో..

### కోనసీమలో కొబ్బరి

# ఉత్పత్తి సంస్థలు నెలకొల్పండి

**- పార్లమెంట్‌లో కోరిన ఎంపీ హరీష్ బాలయెగి**



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమజిల్లాలో జీవనోపాధిగా సాగుతున్న కొబ్బరి పంటల ఉత్పత్తుల ద్వారా రైతులకు మేలు చేసేందుకు జిల్లాలో కొబ్బరి ఉత్పత్తి సంస్థలు నెలకొల్పాలని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి కోరారు. నియమం 377 ప్రకారం పార్లమెంట్ లో సభాపతిని కోరినట్లు ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక జిల్లాల్లో ముఖ్యంగా కోనసీమలో కొబ్బరి సాగుగ్రామీణప్రజలకు జీవనోపాధికి వెన్నెమలాంటిదనారు. ఆంధ్రరాష్ట్రంలో మొత్తం కొబ్బరి ఉత్పత్తిలో దాదాపు సగం వాటా కోనసీమదేనని చెప్పవచ్చన్నారు. అనేక జిల్లాల్లో గణనీయ స్థాయిలో ఉత్పత్తి ఉన్నప్పటికీ రైతులు తమ ఉత్పత్తులను పూర్తి విలువను పొందడానికి స్థానికంగా అవసరమైన మద్దతు లేదన్నారు. కొబ్బరి అభివృద్ధి బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటైన కొబ్బరి ఉత్పత్తిదారుల సంఘాలు సిపీఎస్ సమాఖ్యలు సిపిఎఫ్, మరియు కంపెనీలు సిపిసి సామూహిక మార్కెటింగ్, వ్యయ సామర్థ్యం,ఉత్పత్తి విలువను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.గత అయిదు సంవత్సరాలలో కేవలం సీపీఎస్‌లు మాత్రమే నమోదు చేయబడ్డాయని ప్రస్తుతం వాటిలో ఒక్కటి కూడా పనిచేయడం లేదన్నారు.2019 నుండి ఒక్క సీపీఎఫ్, సీపీసీ కూడా ఏర్పాటు చేయలేదని చెప్పారు. అందుచేత కొబ్బరి రైతులు పూర్తి స్థాయిలో ఆదాయం పొందలేకపోతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కొబ్బరిచెట్లపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న వేల మంది డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి అభివృద్ధి బోర్డు సంస్థలను ఏర్పాటు చేసి విధంగా చర్యలు తీసుకుంటే కొబ్బరి రైతుల ఆదాయం పెంచడంతో పాటుగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకువీలుంటుందని సభాపతిని కోరడం జరిగిందని బాలయోగి తెలిపారు.

### పి4 బంగారు కుటుంబంలో ప్రతి ఒక్కరూ

## భాగస్వాములు కావాలి

**- ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పిలుపు**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నా కొన్ని కుటుంబాలు ఇంకా అట్టడుగు స్థాయిలోనే ఉండిపోతున్నాయని గ్రహించిన సీఎం చంద్రబాబు నాయుడు పి4 (పబ్లిక్ ప్రయివేటు ప్రజల పార్టనర్షిప్) పథకంప్రవేశపెట్టారని,కాకినాడ నగరంలో స్థితిమంతులు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సిటీఎమ్మెల్యే వనమాడివెంకటేశ్వరరావు (కొండబాబు) పిలుపునిచ్చారు. స్మార్ట్‌సిటీ కార్యాలయంలో పి4 పథకంపై ఎమ్మెల్యే కొండబాబుఅధ్యక్షతన నగరంలోని వ్యాపార, పారిశ్రామికవేత్తలు,భవన నిర్మాణ దారులు, వైద్య ప్రముఖులు, విద్యాసంస్థలు ప్రతినిధులు, ఉద్యోగులతో అవగాహన, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంలో అట్టడుగున ఉన్న పేద ప్రజలను పైకి తీసుకువచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు,వ్యాపార సంస్థలు, ధనవంతులు

- తరువాయి 2లో..

### ఏజెన్సీలో రూ.కోటి విలువైన

# గంజాయి పట్టివేత

**- నలుగురు ముద్దాయిలు అరెస్ట్ - వాహనాలు, మోటార్ బైక్‌లు స్వాధీనం**







**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతం నుండిమైదానప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్న సుమారు కోటి రూపాయలు విలువైన గంజాయిని రంపచోడవరం పోలీస్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారని రంపచోడవరం డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ తెలిపారు. రంపచోడవరం పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో గంజాయి పట్టివేతకు సంబంధించిన వివరాలు డిఎస్పీ వెల్లడించారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు రంపచోడ వరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి పర్యవేక్షణ లో రంపచోడవరం ఎస్ఐ వెంకటరావు ఆధ్వర్యం లో పోలీసులు గంజాయి బయట ప్రాంతాలకు తరలిస్తున్న సమయంలో దాడులు నిర్వహించార న్నారు. ఇతర జిల్లాలకు గంజాయి రవాణా జరుగుతున్నసమాచారంపై రంపచోడవరం నుండి తాళ్లపాలెం వెళ్లే రహదారిలో ఈ నెల 27వ తేదీన వాహనాలు తనిఖీ చేస్తుండగా తాళ్లపాలెం గ్రామం వైపు నుండి పందిరి మామిడి జంక్షన్ వైపు వస్తున్న ఒక బొలెరో పికప్ వాహనం గంజాయి లోడుతో రావడం గమనించినట్లు తెలిపారు. పోలీసులను చూసి బొలెరో వాహనం, మోటార్ సైకిల్‌పై వస్తున్న గంజాయి ముద్దాయిలు పారిపోయినట్లు డిఎస్పి వివరించారు. కాగా అప్పటి నుండి గంజాయి కేసుల్లో ముద్దాయిల కోసం పాడేరు, చింతపల్లి, నర్సీపట్నం పరిసర ప్రాంతాలలో గాలించినట్టు డిఎస్పీ తెలిపారు. సంఘటన స్థలంలో వదిలిన వాహనాలు

- తరువాయి 2లో..

### పాలన క్రమబద్ధీకరించే లక్ష్యంతో...

## ఆస్తి పన్నుల్లో

# ఆటో మొటేషన్

**- కాకినాడ కార్పొరేషన్ కమిషనర్ భావన,ఐఏఎస్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు, ఆస్థిపన్ను పేరుమార్పునకు ఆటోమ్యూటేషన్ విధానంతో సులభ తరమైన, వేగవంతమైన సేవలు అందుబాటులోకి రానున్నట్లు కమీషనర్ భావన తెలిపారు. ఆస్థుల రిజిస్ట్రేషన్ సమయంలో, ఆస్థి యజమానిపై పన్ను పేరు మార్పులకు జరుగుతున్న ఇబ్బందులు, జాప్యం తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారించిందని కమిషనర్ పేర్కొన్నారు. ఈక్రమంలో ఇప్పటికే విజయవాడలో ప్రతిష్టాత్మకంగా ఆటో మ్యూటేషన్ విధానం

- తరువాయి 2లో..

# ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఉచిత దంత వైద్య శిబిరం



గండేపల్లి, మేజర్ న్యూస్ : ఆదిత్య విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో క్రౌన్ డెంటల్ క్లినిక్, రాజమండ్రి వారి సహకారంతో మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ శిబిరం ముఖ్యంగా విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది కి దంత పరీక్షలు నిర్వహించి తగు సూచనలు సలహాలు అందించి అవసరమైన వారికి పేస్ట్ ను మౌత్ ఫ్రెష్ మందులు అందజేశారు. ఈ శిబిరం దంత శుభ్రత మరియు దంత ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి ఉద్దేశించబడి నిర్వహించడం జరిగినట్లు డా. ఎం. శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రారంభంలో డా.పి. సాహితీ శ్రీజ, దంత సమస్యలు హృదయ సంబంధిత వ్యాధులు మరియు షుగర్ (మధుమేహం) వంటి వ్యాధులపై ఎలా ప్రభావం చూపిస్తాయో వివరించారు. అనంతరం డా.పి. అనిల్ కుమార్ దంత శుభ్రత మరియు పద్ధతిగా దంత వైద్య పరిశీలన అవసరాన్ని వివరించారు.

ఈ కార్యక్రమానికి డా. పి. సాహితీ, శ్రీజ మరియు డా. పి. అనిల్ కుమార్ నాయకత్వం వహించారు. వారి బృందంలో డా.పృథ్వీరాజ్ అంబటి, డా. సంతోష్, డా. శశాంక్ మరియు డా.మౌనికా ఉన్నారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ ప్రో చాన్సలర్, వైస్ చాన్సలర్, ప్రో వైస్ ఛాన్సలర్లు, ఫార్మా పాఠశాల డీన్.స్కూల్ ఆఫ్ ఫార్మసీ, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్, డీన్ అడ్మినిస్ట్రేషన్లు ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ డా.ఐ.వి.ఆంజనేయులు, పరిణయ తదితరులుహాజరయ్యారు.ఈ అవగాహన కార్యక్రమానంతరం అన్ని విభాగాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించబడ్డాయి. క్రౌన్ డెంటల్ క్లినిక్ వారు అవసరమైన వారికి ఉచిత ఎక్స్-రే సేవలు మరియు మందులు అందించారు.

# సచివాలయ ఉద్యోగులకు ఘనసన్మానం



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్, సేనాపతి అజయ్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆత్మకూరి మణికంఠ,ను సర్పంచ్ సూతి వీర కృష్ణ ప్రసాద్ ఘనంగా సన్మానించారు. తిరుమాలి సచివాలయంలో విధులు నిర్వర్తిస్తూ బదిలీపై రామవరం,బురుగుపూడి గ్రామాలకు వెళ్తున్న స్థానిక సర్పంచ్ సూతి వీర కృష్ణ ప్రసాద్, గ్రామ నేతల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. స్థానిక నేతల సమక్షంలో పుష్పగుచ్చాన్ని ఇచ్చి సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూతి ప్రసాద్ మాట్లాడుతూ తిరుమాలి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు కొనియాడారు. ఉద్యోగ బాధ్యతలో బదిలీలు సహజమని అన్నారు బదిలీపై వెళ్లే గ్రామంలో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో చిన్న ప్రసాద్ యర్రా బుల్లి వీర్రాజు, బద్ది బాబి, కానూరు దుర్గాప్రసాద్, కానూరు బ్రహ్మానందం, చవ్వాకుల నాగు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఏజెన్సీలో రూ.కోటి విలువైన గంజాయి పట్టివేత

మొదటిపేజీ తరువాయి

ద్వారా ముద్దాయిల సమాచారం తెలుసుకొని గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులను కొంతమందిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేకంగా దృష్టి పెట్టడం జరిగిందని డిఎస్పీ సాయి ప్రశాంత్ తెలిపారు. గంజాయి రవాణాకు పాల్పడే వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దొరికిన గంజాయి ముద్దాయిల్లో ఏఎస్ఆర్ జిల్లా చింతపల్లి మండలం శృతుపల్లి గ్రామానికి చెందిన గమ్మెల రాజేష్, గూడెం కొత్తవీధి మండలం దారకొండ పంచాయతీ పెట్రాయి గ్రామానికి చెందిన కూడ శ్రీకాంత్, వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం లంబాడి చంద్ర తండా గ్రామానికి చెందిన భూక్యా దేవేందర్, చింతపల్లి మండలం వీరవరం గ్రామానికి చెందిన వంతల కిరణ్ ఉన్నారని తెలిపారు. కాగా ఈ దాడిలో 1142 కిలోలు గంజాయి ఉన్న 46 ప్లాస్టిక్ బస్తాలను, తరలించడానికి వినియోగించిన బొలెరో పికప్ వ్యాన్, మోటార్ బైక్, రెండు సెల్ ఫోన్ లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారని డిఎస్పీ తెలిపారు. ముద్దాయిలను కోర్టులో హాజరు పర్చగా సెంట్రల్ జైలుకు రిమాండ్ విధించారన్నారు. గంజాయి కేసుకు సంబంధించి మరి కొంతమంది ముద్దాయిలు ఉన్నారని, వారి ఆచూకీ కోసం గాలిస్తున్నామని డిఎస్పీ వివరించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, తరచు నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని డిఎస్పీ హెచ్చరించారు. గంజాయి రవాణాకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా సమీపంలోని పోలీస్ స్టేషన్లో లేదా డిఎస్పీ కార్యాలయానికి సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి నేరస్థులపై చర్యలు తీసుకుంటామని డిఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్సై వెంకట్రావు పాల్గొన్నారు.

# లిటిల్ స్టార్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గౌతమి నేత్రాలయ రాజమండ్రి అనుబంధ సంస్థ శ్రీ చరణ్ ప్రాథమిక కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జనసేన నాయకులు కొత్తపల్లి బుజ్జి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ టి. కామేశ్వరరావు మాట్లాడుతూ... లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా అనేకమైన సామాజిక కార్యక్రమాలు చేస్తున్నామని, అందులో భాగంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశంతో... ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, గౌతమి నేత్రాలయ రాజమండ్రి అనుబంధ సంస్థ శ్రీ చరణ్ ప్రాథమిక కంటి ఆసుపత్రి వైద్యులు కిరణ్, ఉమామహేశ్వరి మరియు వారి బృందం సుమారు 200 మందికి పైబడి ప్రజలకు ఉచిత కంటి వైద్య సేవలు అందించారని తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా ఐ డ్రాప్స్ మందులు పంపిణీ చేయడం జరిగిందని, సుమారు 30 మంది కంటి ఆపరేషన్ చేయవలసి ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయడానికి శ్రీ చరణ్ ప్రాథమిక కంటి ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ట్రెజరర్ టీ షాలేమ్ రాజు, ట్రస్ట్ డైరెక్టర్ టి బ్యూలా గ్రేస్, ట్రస్ట్ సభ్యులు టీ రాధ, కృపారాణి,యం.ఏలీయా, మన ఊరు మన బాధ్యత అధ్యక్షులు కొండెపూడి శంకర్రావు, మన ఊరు మన బాధ్యత సెక్రెటరీ అల్లవరపు నగేష్, ఆర్ఎస్ఎస్ నాయకులు పి. రామచంద్రరావు మరియు మీడియా ఇంచార్జ్ వి. స్టాలిన్ కుమార్, పాస్టర్. జి.పాల్ ప్రభాకర్, ట్రస్ట్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిలోనే రెట్టింపు స్థాయిలో సంక్షేమ పాలన

మొదటిపేజీ తరువాయి

కూటమిని ఆదరించినందుకు ఏడాది పాలనలోనే ప్రజలకు మంచి చేశామన్నారు. రాష్ట్రంలోకూటమి పాలనలో,చంద్రబాబు నాయకత్వంలో ప్రజలు సంతోషంగాఉన్నారన్నారు.ఈకార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు, ఆయా గ్రామాల అధ్యక్షకార్యదర్శులు,బూత్,క్లస్టర్ ఇంచార్జిలు, డీసీలు, అనుబంధ సంస్థల నాయకులు పాల్గొన్నారు.

## పి4 బంగారు కుటుంబంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

మొదటిపేజీ తరువాయి

ఈ బృహత్తర కార్యక్రమాలు చేపట్టేందుకు కాకినాడ ఈకార్యక్రమం చేపట్టారని తెలిపారు. 20 నుండి 25 కుటుంబాలకు చేయూత ఇచ్చేందుకు మునిసిపల్ ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారన్నారు.సీఎం చంద్రబాబు పేదరిక నిర్మూలన ధ్యేయంగా పి4 కార్యక్రమం చేపట్టారని పేదలను ఆదుకునేందుకుపి4 కార్యక్రమం తోడ్పడుతుందన్నారు.రాష్ట్రంలోనే తొలిసారిగా కాకినాడలో చేపట్టామన్నారు. గతంలో సీఎం చంద్రబాబు జన్మభూమి కార్యక్రమం ద్వారా విదేశాల్లో స్థిరపడిన తెలుగువారిని భాగస్వాములు చేసి పల్లెలను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఆదాయాన్ని బట్టి ఖర్చులు ఉండాలి. విచ్చలవిడిగా ఖర్చులు చేస్తే కుటుంబాలు విచ్ఛిన్నం అవుతాయన్నారు. గతంలో విజన్ 2020 ప్రవేశపెట్టి సీఎం చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్రం విడిపోయాక చంద్రబాబు 2047 విజన్తో ముందుకు వెడుతున్న సమయంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి వైపు తీసుకువెళ్లిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతోందని, అయినప్పటికీ కొంతమంది పేదలు అట్టడుగు స్థాయిలో ఉండిపోతున్నారన్నారు. కాకినాడ నగరంలో సుమారు 15వేల కుటుంబాలు పేదరికానికి దిగువన ఉండిపోయాయని సర్వేలో గుర్తించడం జరిగిందన్నారు. స్వచ్ఛంద సంస్థలు, లయన్స్, రోటరీ వంటివి ఎంత సహకారం అందించినా పేదల కుటుంబాల్లో మార్పు రావడం లేదన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచన మేరకు పి4 పథకం కింద పేదవారికి సాయం చేయాలని, స్థితిమంతులు వారి పరిధిలో కొన్ని కుటుంబాలను దత్తత తీసుకోవాలని కోరారు. కాకినాడ స్మార్ట్ సిటీ ఏర్పాటు అయ్యాక నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసామని, ప్రతిఒక్కరు సాయం అందించాలని కోరారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ దగ్గర ఫండింగ్ లేదు.. మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు ఆలోచించి చేయగలిగింది చేస్తామని అధ్యక్షుడు గ్రంధి బాబ్జి పేర్కొన్నారు. అవకాశం ఉన్నంత మేర ఎప్పుడూ సాయం చేస్తామని ఈ పథకం ద్వారా నెలకు లక్ష రూపాయలు వ్యయం చేస్తామని ఎస్ఎస్ నారాయణమ్ మురళి అన్నారు. షిప్పింగ్ ఏజెన్సీస్ బాబు మాట్లాడుతూ మా ప్రతినిధులతో ఆలోచించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మాజీ ఎంపీ చిట్టూరి రవీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా ఈ పథకం కొనసాగాలన్నారు. ఒక కమిటీ ఏర్పాటు చేసి నిరంతరం కొనసాగించేందుకు కృషి చేయాలని, పి4 పథకానికి తన సహకారాన్ని అందిస్తామన్నారు. బాదం బాలకృష్ణ మాట్లాడుతూ నెలకు లక్ష రూపాయలు తగ్గకుండా సహాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సుధాకర్, ఎంహెచ్ఓ డా. పృథ్వీచరణ్, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలన క్రమబద్ధీకరించే లక్ష్యంతో... ఆస్తి పన్నుల్లో ఆటో మ్యుటేషన్

మొదటిపేజీ తరువాయి

అమలు చేస్తుండగా, వచ్చిన ఫలితాలతో మొదటగా రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్ లలో ఈ విధానం ఆగస్టు 1వ తేదీ నుండి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. దీంతో ఇకపై ఆస్తులు కొనుగోలు, అమ్మకాలు జరిగినపుడు పన్ను పేరుమార్పుకు కార్పొరేషన్కు రావాల్సిన అవసరం లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆస్తి, ఖాళీ స్థలములపై ఉన్న పాత బకాయి చెల్లించి, పన్ను పేరుమార్పునకు సంబంధించి మ్యూటేషన్ ఛార్జీలు చెల్లించిన వెంటనే పన్ను పేరుమార్పు పత్రములను ఎటువంటి కాలయాపన లేకుండా మ్యూటేషన్ పత్రాలు పొందవచ్చునని కమిషనర్ భావన తెలిపారు. నూతనముగా ప్రవేశపెట్టిన ఈ సేవలను నగరప్రజలు అంతా ఉపయోగించుకోవాలని కమిషనర్ భావన విజ్ఞప్తి చేశారు.

## ‘ఆదిత్య’లో ఘనంగా రంగ్‌మంచ్ సాంస్కృతిక కళావేదిక కార్యక్రమం






ది. 29-07-2025 స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో రంగ్‌మంచ్ సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో నృత్య మరియు గాన పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ యన్. సుగుణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు, తమలో గల వివిధ నైపుణ్యాలను గుర్తించేందుకు ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, దీని ద్వారావిద్యార్థులు తమ ప్రతిభాపాటవాలు చూపించుకునేం దుకు ఒక వేదిక ఆదిత్య అని తెలిపారు. బహుమతులు పొందిన విజేతలను ప్రశంసించారు. ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య అంటేనే ఆధునాతనంగా ఆలోచిస్తుం దని, విద్యార్థులను అన్ని రకాలుగా ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతోనే, ఈ రంగ్‌మంచ్ సాంస్కృతిక కళావేదిక ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను, వివిధ కళల ద్వారా నెరవేర్చుకునేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. గెలిచిన విజేతలను అభినందించారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కరుణ మాట్లాడుతూ ఆధునిక పోటీ ప్రపంచంలో అత్యాధునిక విద్యా ప్రణాళికలతో కూడిన విద్యతో పాటు, విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందకు నిర్వహించే కార్యక్రమం రంగ్‌మంచ్ సాంస్కృతిక కళావేదిక నిర్వహించడం జరిగింది అని తెలిపారు. దీనిలో విద్యార్థులు కనబర్చిన ప్రతిభా పాటవాలను ప్రశంసించారు.

కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ ఆదిత్యలో చదివే విద్యార్థినులు ఉన్నతమైన చదువుతో పాటు, తమలో ఉన్న నైపుణ్యాలను చూపించుకునేందుకు ఏర్పాటుచేసిన కార్యక్రమం రంగ్‌మంచ్ కళావేదిక అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నిర్వహించిన నృత్యప్రదర్శన మరియు గానపోటీలలో విజేతలుగా, ప్రథమస్థానంలో పల్లవి, అలేఖ్య, సుప్రియ, లక్ష్మి, ద్వితీయస్థానంలో సౌమ్య, చంద్రిక, అక్షయ, నీహారిక తృతీయస్థానంలో వైష్ణవి, గీత, సాహితి నిలిచారు. ఈకార్యక్రమంలో రంగ్‌మంచ్ కళావేదికనిర్వాహకులు, సి.హెచ్. దివ్యభారతి, యస్.మరియమ్ రిజ్వానా మరియు విద్యావాలంటీర్లు చిత్ర,మాన్య, సంధ్య గౌతమిని మరియు ఇతర విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ఆశా కార్యకర్తల భర్తీకి ఇంటర్వ్యూలు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీప్రాంతంలో ఖాళీగా ఉన్న ఆశా వర్కర్లను ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అర్హులైన వారిని ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న 33 ఆశ వర్కర్ పోస్టులకు ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పరిధిలోని గ్రామాల్లో 33 ఆశా వర్కర్ల పోస్టుల ఖాళీలను ప్రభుత్వ నిబంధనలు ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు భర్తీ చేస్తున్నామని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో 93 మందికి పరీక్షలు నిర్వహించి ఎడియం అండ్ హెచ్ఓ డేవిడ్, డాక్టర్ శిరీష, సిడిపిఓ జి.కుసుమ, డిఎల్‌పిఓ నరసింహారావుతో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా ఇంటర్వ్యూ నిర్వహించారు. ఒక్కొక్కరికి వైద్యంపై ఎంత అవగాహన ఉన్నది, లేనిది, అదేవిధంగా ఆశ వర్కర్ల విధులు ఏమి నిర్వహించాలో ఇంటర్వ్యూ ద్వారా అర్హులైనవారిని ఎంపిక చేసి ఆశా వర్కర్లుగా నియమించడం జరుగుతుందన్నారు. 33 ఆశ వర్కర్ల పోస్టులు ఎంపికలో ఎటువంటి



అవకతవకలకు తావు లేకుండా పారదర్శకతతో ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనాధికారి యం. సావిత్రి, సంబంధిత అధికారులు, ఎడియం అండ్ హెచ్ఓ కార్యాలయం సిబ్బంది, సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.××

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం’ ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఏజెన్సీ ప్రాంతంలో అన్ని గిరిజన తెగలవారు కలిసికట్టుగా నిర్వహించేందుకు ముందుకు రావాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పిలుపునిచ్చారు. స్థానిక ఐటీడీఏ సమావేశం హాలులో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని గిరిజన సంఘాల ప్రతినిధులు, గిరిజనులతో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, ఏపీవో జనరల్ డి.ఎన్.వి.రమణ మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ వచ్చేనెల తొమ్మిదో తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవం అన్ని తెగల గిరిజనులతో ఘనంగా నిర్వహించేందుకు గిరిజన సంఘాల ప్రతినిధులతో ముందస్తు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహించేందుకు ఒక్కొక్క మండలానికి పదివేల రూపాయలు చొప్పున ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంపచోడవరంలో జరుగు ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని వచ్చిన గిరిజనులందరికి భోజన సదుపాయం ఐటీడీఏ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వచ్చేనెల 9వ తేదిన జరుగు ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఏ విధంగా నిర్వహించాలో గిరిజన సంఘాల అభిప్రాయాలు, గిరిజనుల అభిప్రాయాలు తెలుసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గిరిజన తెగల నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

## రోటరీ గోల్డ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నపూర్ణ డే




**కాకినాడ, మేజర్ న్యూస్ :** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ డే కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో ఎన్నడూ లేని విధంగా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్వీఎస్ రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ అన్నపూర్ణ డే కార్యక్రమం సందర్భంగా మూడు ప్రాంతాలలో అద్భుతమైన రుచికరమైన విందు భోజనాన్ని ఏర్పాటు చేసిన డాల్ఫిన్ హెూటల్ అధినేత బదిరెడ్డి వెంకన్న రోటరీ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఎస్.వి.ఎస్.రావు చేతుల మీదుగా సత్కరించారు.

అన్నపూర్ణ డే సందర్భంగా స్థానిక విముక్తి కాలనీ, పరివర్తన చిల్డ్రన్ హెూమ్, మరియు రోటరీ చేయూత భవన్ ఆశ్రయం పొందుతున్న విద్యార్థులకు భోజనాలను స్వయంగా రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సభ్యులు వడ్డించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ సుమారు రూ.35 వేలు విలువచేసే రుచికరమైన భోజనాన్ని సమకూర్చిన బదిరెడ్డి వెంకన్నను అభినందించారు. అన్నపూర్ణ డే కార్యక్రమం నిర్వహణతో రోటరీ సేవ సంవత్సరం ప్రారంభమవుతుందని చెప్పారు. అన్నదాన కార్యక్రమంతో రోటరీ ఇయర్ ప్రారంభం చేయడం శుభదాయకంగా ఉంటుందన్న భావన మనందరిలో ఉందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సాన, కోశాధికారి ఉదయ చక్రవర్తి, రోటరీ వృద్ధాశ్రమ కమిటీ చైర్మన్ డాక్టర్ సతీష్, బ్లడ్ బ్యాంక్ కమిటీ కార్యదర్శి మాచారెడ్డి, డాక్టర్ ట్రస్ట్ రామకృష్ణ, ఎస్.శ్రీకాంత్, నరహరి శెట్టి రవి కృష్ణ, చోడిశెట్టి పద్దరాజు, చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మొండి రవికుమార్, కార్యదర్శి అలీమ్, నేతి నాగేశ్వరరావు, లంక సాయిబాబు, జీకే శ్రీనివాస్, వి.ఆనంద్, డాక్టర్ టీవీ బాలకృష్ణ, డాక్టర్ త్రిమూర్తులు రాయుడు, తోపాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**కాకినాడ, మేజర్ న్యూస్ :** గిల్డప్ సర్వీస్ అప్పర్ ప్రైమరీ స్కూల్ కాకినాడకు చెందిన 1981-87 పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆత్మీయ సమ్మేళనం స్థానిక కాస్మాపాలిటీ సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది. సుమారు 45 సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థులలో ఆ స్నేహభావం పరిచయాలు పదిలంగా ఉండడం విశేషం. చదువుకున్న పాఠశాలకు అవసరమైన సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆత్మీయ సమ్మేళనంలో అందరూ ముక్తకంఠంతో ప్రకటించారు. వివిధ రంగాలలో తమ స్థిరపడ్డామని తమ తమ కుటుంబ సభ్యులకు కూడా పాఠశాల జీవనాన్ని పరిచయం చేయడం ద్వారా ఆనాటి విద్యా వ్యవస్థ పనితీరు నేటితరం వారు తెలుసుకోవడానికి వీలు కలుగుతుంది. ఉషాబాలా, వెంకటలక్ష్మి, నాగ వేణు, భాను, ప్రసన్న, సత్యవేణి, పద్మ, శ్యామల, సత్యవతి, జ్యోతి, కళ్యాణి, మంగతాయారు, పి.ప్రసాద్, వి.సుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు, ఏ.శ్రీనివాసరావు, సాయిరాం, ఆలీ, జోయల్, ఎన్.శ్రీను, కరీం, బ్రహ్మాజీ, డి.అప్పారావు, ఉదయ్, శామ్యూల్, సుధాకర్‌తో పాటు ఉపాధ్యాయులు, పద్మా టీచర్, మేరీ టీచర్, సుజన్రుత టీచర్ పాల్గొన్నారు.

# కాకినాడ స్మార్ట్ సిటీకి కేంద్రం మంజూరు చేసిన నిధులు వినియోగం

– కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి టోకహాన్ సాహూ వెల్లడి



రాజ్యసభలో ప్రముఖ నటుడు కమల్‌హాసన్‌తో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ స్మార్ట్ సిటికు స్మార్ట్ సిటీస్ మిషన్ కింద కేంద్ర రూ.490 కోట్లు పూర్తి స్థాయిలో మంజూరు చేయడం జరిగిందని, వాటిలో రూ.485 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి టోకహాన్ సాహూ తెలిపారు. రాజ్యసభలో ఎంపి సానా సతీష్ బాబు ప్రశ్నోత్తరాల సమయంలో రెండు కీలకమైన అంశాలను ప్రస్తావించారు. స్మార్ట్ సిటీస్ మిషన్ అమలు వివరాలపై, జాతీయ ఖనిజ అన్వేషణ విధి కింద రాష్ట్రంలో జరుగుతున్న ప్రాజెక్టులపై ఎంపి సానా సతీష్ బాబు కేంద్రాన్ని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన కేంద్రగృహవిర్మాన, పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి టోకహాన్ సాహూ సమాధానమిస్తూ, స్మార్ట్ సిటీస్ మిషన్ కింద దేశవ్యాప్తంగా 100 నగరాలు ఎంపిక చేయబడ్డాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమరావతి, కాకినాడ, తిరుపతి, విశాఖపట్నం నగరాలు ఈ మిషన్ కింద ఉన్నాయన్నారు. స్మార్ట్ సిటీస్ మిషన్ కింద మొత్తం 48 వేల కోట్లు కేంద్ర నిధులు మంజూరు చేయగా, ఇప్పటి వరకు 47 వేల 459 కోట్లు అంటే 99 శాతం నగరాలకు విడుదల అయ్యాయని వివరించారు. రాష్ట్రాలు వాటిలో 45 వేల 881 కోట్లు వినియోగించాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు రూ.1860 కోట్లు మంజూరు కాగా, రూ.1840 కోట్లు వినిగించబడ్డాయని కేంద్ర సాహయ మంత్రి టోకహాన్ సాహూ వివరించారు. కాకినాడకు 490 కోట్లు పూర్తిస్థాయిలో మంజూరు అయ్యాయని, వాటిలో రూ.485 కోట్లు ఖర్చు చేసారన్నారు.

2025 జూలై 11 వ తేదీ నాటికి రాష్ట్రంలో స్మార్ట్ సిటిన్ మిషన్ కింద మొత్తం 280 ప్రాజెక్టులు చేపట్టబడ్డాయని, వాటిలో 236 ప్రాజెక్టు 5వేల701 కోట్లుతో పూర్తయ్యాని, మిగిలిన 44 ప్రాజెక్టులు రూ.888 కోట్లుతో కొనసాగుతున్నాయని మంత్రి వివరించారు. కాకినాడ నగరంలో పూర్తి స్థాయిలో కేంద్ర నిధులు వినియోగం జరిగిందని కేంద్ర మంత్రి ప్రశంసించారు. స్మార్ట్ పాలన, మురుగు శుద్ధి, సరస్సుల అభివృద్ధి. పట్టణ రవాణా వంటి రంగాల్లో కీలక పనులు పూర్తయ్యాయని కేంద్ర సహాయ మంత్రి టోకహాన సాహూ తెలిపారు.

అలాగే జాతీయ ఖనిజ అన్వేషణ నిధిపై అడిగి ప్రశ్నకు కేంద్ర గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సమాధానం ఇస్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు ఎన్.ఎం.ఈ.టి. ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని, వీటి కోసం 11 కోట్లు మంజూరుయ్యాయని, ప్రధానంగా నికెల్, రెయిన్‌ఎర్త్ ఎలిమెంట్స్ వంటి ఖనిజాల అన్వేషణకు ఈ ప్రాజెక్టులు దోహదపడుతున్నాయని మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

కాకినాడ పోర్ట్‌పై కేంద్ర మంత్రి ప్రశంస

పోర్టులు, షిప్పింగ్, వాటర్‌వేస్‌లపై అడిగి ప్రశ్నకు కేంద్ర పోర్టులు, షిప్పింగ్, వాటర్‌వేస్‌ల మంత్రి సర్బానంద సోనోవాల్ సమాధానం ఇచ్చారు. గత 5 సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్లోని ఏ పోర్టు నుంచీ ఎరువులు కోస్టల్ షిప్పింగ్ ద్వారా రవాణా కాలేదన్నారు. అయితే కాకినాడడిప్ వాటర్ పోర్ట్ 20వేలు టన్నుల ఎరువుల దిగుమతిని రోజూ నిర్వహించగల సామర్థ్యం కలిగి ఉందని మంత్రి చెప్పారు. పూర్తిగా ఆటోమేటెడ్, క్లోజ్డ్ వేర్‌హౌస్ వ్యవస్థతో పనిచేస్తోందని మంత్రి సర్బానంద సోనోవాల్ వివరించారు. దేశంలో ఎరువుల దిగుమంతిలో టాప్ 3 పోర్టుల్లో ఇది ఒకటిగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. కొత్త ఎరువుల పోర్ట్ అవసరం లేదని, ఇప్పటికే ఉన్న సదుపాయాలు సరిపోతాయని కేంద్రం అభిప్రాయపడిందని మంత్రి వివరించారు. కోస్టల్ షిప్పింగ్‌కు 40 శాతం రాయితీలు, ప్రాధాన్య బర్తింగ్ వంటి ప్రోత్సాహక చర్యలు అమలులో ఉన్నాయన్నారు.ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకంపై రాజ్యాసభ సభ్యులు సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు కార్పోరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీహర్ష్ మల్హోత్రా సమాధానం ఇచ్చారు. 2024 బడ్జెట్లో ప్రారంభించిన పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ లో మొదటి దశలో 6.21 లక్షల దరఖాస్తులుద వచ్చాయన్నారు. 82 వేల ఆఫర్లు ఇచ్చినవారిలో 8వేల700 మంది విద్యార్థులు ఇప్పటికే ఇంటర్న్షిప్ ప్రారంభించారన్నారు. రెండో దశలో ఇప్పటి వరకు 72 వేల కొత్త ఆఫర్లు వెలువడ్డాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన జిల్లాల వారీగా దరఖాస్తుల వివరాలు అనుబంధంగా ఇవ్వబడ్డాయన్నారు. ఎఐ. గ్రీన్ ఎనర్జీ, సెమీకండక్టర్లు, వంటి రంగాల్లోనూ ఇంటర్న్షిప్ అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మహిళలు, గ్రామీణ యువతకు ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. తెలుగు భాషలో పథకం వివరాలు అందుబాటులో ఉన్నాయని కేంద్ర సహాయ మంత్రి శ్రీహర్ష్ మల్హోత్రా వివరించారు. పార్లమెంట్ వేదికగా రాష్ట్రానికి అవసరమైన ప్రాధాన్య అంశాలపై సానా సతీష్‌బాబు ప్రశ్నల ద్వారా కేంద్ర దృష్టిని ఆకర్షిస్తూ, కాకినాడ అభివృద్ధికి, ఖనిజవనరుల వినియోగానికి, యువతకుఅవకాశాలుకల్పించేందుకు ఎంపి సానాసతీష్‌బాబు కృషి చేస్తున్నారు.

## తప్పిపోయిన ఇద్దరు బాలికల ఆచూకీని 3 గంటల్లో ట్రేస్ చేసిన ఇంద్రపాలెం పోలీసులు



**కాకినాడరూరల్, మేజర్‌న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం ఎస్. అచ్యుతాపురం గ్రామానికి చెందిన తప్పిపోయిన ఇద్దరు బాలికల ఆచూకీని ఇంద్రపాలెం పోలీసులు 3 గంటల్లో అమలాపురంలో విజయవంతంగా గుర్తించారు. ఇంద్రపాలెం ఎస్ఐ, సిబ్బంది ముమ్మర దర్యాప్తు చేపట్టి, బాలికను సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చారు.వివరాల్లోకి వెళితే... ఎస్.అచ్యుతాపురం నివాసి తంగెళ్ల సూర్య నాగమ్మ తమ కుమార్తె సోమవారం ఉదయం కళాశాలకు వెల్లిన తర్వాత కనిపించకుండా, రామారావుపేటలోని సంజీవ్ జూనియర్ కాలేజ్ నుండి వెళ్లిపోయిన తంగెళ్ల లావణ్య మైనర్ కుమార్తెతో వెళ్లిపోయినదని తెలిసి రాత్రి పొద్దుపోయిన తర్వాత అందిన ఫిర్యాదుతో ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎమ్.వీరబాబు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, కాకినాడ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అఫ్ పోలీసు పాటిల్ దేవరాజ్ మనీష్ ఆదేశాల మేరకు కాకినాడ రురల్ ఇన్స్పెక్టర్ డీ.ఎస్.చైతన్య కృష్ణ సూచనల మేరకు, ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై ఎమ్.వీరబాబు, సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ మరియు సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా బాలిక అమలాపురం వైపు వెళుతున్నట్లు గుర్తించి, అమలాపురం పోలీసుల సహకారాన్ని కోరారు. వారి సమన్వయంతో కూడిన కృషిఫలితంగా, తప్పిపోయిన బాలికలను ఉదయం అమలాపురంలో కనుగొని, బాలికలను వారి తల్లిదండ్రులకు అప్పగించినారు. దీనిపై బాలికల తల్లిదండ్రులు పోలీసులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియపరుచుకున్నారు.

కాకినాడ జిల్లా పోలీసులు చూపిన అప్రమత్తత, వేగవంతమైన చర్యలు మరియు ఇతర పోలీసు విభాగాలతో సమర్థవంతమైన సమన్వయంతో బాలికలును సురక్షితంగా గుర్తించి, కుటుంబానికి అప్పగించిన కాకినాడ రూరల్ సీఐ చైతన్య కృష్ణ మరియు ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎమ్.వీరబాబు, సిబ్బందిని ఎస్పీ అభినందించినారు.

## కాపు ఉద్యోగ సేవా సమితి జిల్లా తాత్కాలిక అధ్యక్షుడిగా శ్రీనివాస్



కాకినాడ,మేజర్‌న్యూస్ : కాపు ఉద్యోగ సేవా సమితి కాకినాడ జిల్లా తాత్కాలిక అధ్యక్షుడిగా బొజ్జ శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సోమవారం ఎన్‌ఎఫ్‌సిఎల్ రోడ్డులోని శుభం కాపు కల్యాణ మండపంలో కాపు ఉద్యోగ సేవా సమితి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడు రామకుర్తి దొరబాబు మాట్లాడుతూ తాను వేరొక జిల్లాకు బదిలీపై వెళ్లడంతో సంఘ కార్యకలాపాల నిర్వహణ, బలోపేతం కోసం తాత్కాలిక అధ్యక్షుడిగా శ్రీనివాస్‌ను ఎన్నుకున్నట్టు తెలిపారు. కోశాధికారిగా నున్న సత్యనారాయణ ఎన్నికయ్యారు. మిగతా పాలకవర్గ సభ్యులతో కమిటీ కొనసాగుతుందన్నారు. కార్యదర్శి బి.లక్ష్మీనారాయణ సంఘ నిర్వహణ, ఆర్థిక లావాదేవీలను వివరించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి, సంఘ సభ్యులకు మధ్య వారధిగా పని చేస్తానన్నారు.కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు కె.నూకరాజు,గౌరవ సలహాదారులు ఇ.వెంకట రమణ,టి.లక్ష్మీనారాయణ,టీ.వీ.ఎస్.రంగారావు, శ్రీరంగనాయకులు, తుమ్మల రామలక్ష్మి, యాళ్ల పద్మజ, నందే పద్మావతి, ఆదిత్య మూర్తి, తుమ్మలపల్లి జయకృష్ణ పాల్గొన్నారు.

## ఓఆర్‌ఎస్‌తో అతిసారం నివారణ

– డాక్టర్ అడ్డాల



**కాకినాడ, మేజర్ న్యూస్ :** చక్కెర, ఉప్పు కలిపిన నీటిని తాగించడం వలన అతిసారం నుండి కాపాడవచ్చునని అని కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల స త్య నా రా య ( ణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ఐడిఏ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో అతిసారం నివారణ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విరోచనాలు, వాంతులు కారణంగా శరీరంలోని నీరు కోల్పోయిన వ్యక్తికి ఇచ్చే ఓఆర్ఎస్ ద్రావణంలో చక్కెర లవణాలు ప్రత్యేకంగా సోడియం, పొటాషియం ఉంటాయని అన్నారు. వాంతులు, విరేచనాల వలన శరీరంలో ఎక్కువ ద్రవాన్ని కోల్పోతామన్నారు. మన శరీరం ప్రాథమిక విధులను నిర్వహించడానికి నీరు అవసరమన్నారు. అవసరమైనంత నీరు లేకపోతే డిహైడ్రేషన్ వస్తుందని డాక్టర్ అడ్డాల తెలిపారు. అనంతరం మహిళలందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు,డాక్టర్ శిరీష, ప్రసాద్ నాయుడు, రాజా,చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారాపై దాడి- ఒకరి అరెస్ట్

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం, చంద్రంపాలెం గ్రామంలో మంగళవారం పోలీసులు జరిపిన దాడుల్లో చింతపల్లి మల్లేశ్వరరావు అనే వ్యక్తిని 20 లీటర్లు నాటుసారాయి, 400 లీటర్ల బెల్లపు ఊటతో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ కె.రామమోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై ఎం.వి.వి.బి.కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.



# వైకాపా నాయకులు హుందాతనంగా వ్యవహరించండి

**- వైయస్సార్సీపి చేసింది ఏమి లేదు**

**- పత్రికా సమావేశంలో కూటమి నాయకులు**



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** అసత్య ఆరోపణలు మానుకుని హుందాగా వ్యవహరించాలని మండల తెలుగుదేశం పార్టీ వైఎస్ఆర్సిపి నాయకులకు సూచించింది. మంగళవారం ఆత్రేయపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు ముదునూరి వెంకటరాజు, కరటూరి నరసింహారావు, కూసంపూడి రామకృష్ణంరాజులు మాట్లాడుతూ ఎవరి హయాంలో అవినీతి జరిగిందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. అప్పటి శాసనసభ్యుడు చిర్ల జగ్గిరెడ్డి హయాంలో నియోజకవర్గంలో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదన్నారు. ఇసుక మట్టి అక్రమంగా రవాణా చేసి కోట్లు దండుకున్నారన్నారు. కోట్లాది రూపాయలు అవినీతి జరగడంతో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం జరిగిందన్నారు. కేవలం 11 అసెంబ్లీ సీట్లుతో పరిమితమైన నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తల్లికి వందనం, పింఛన్ల పెంపు, అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. నియోజకవర్గంలో భూకబ్జాలు చేయడం, ఇళ్ల స్థలాల పూడికల్లో అవినీతికి పాల్పడడం జగమెరిగిన సత్యం అన్నారు. గోపాలపురం ఇసుక ర్యాంపులో అవినీతి జరగడం వల్లనే విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో కోట్ల రూపాయల వ్యయంతో అన్నదాన భవనం క్యూలైన్ల విస్తరణ, పార్కింగ్‌గా అభివృద్ధి వంటి ఎన్నో అభివృద్ధి పనులు తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరుగుతున్నాయన్నారు. వైకాపా చేసింది ఏమి లేదన్నారు. శాంతిభద్రతలు విఘాతం కలగకుండా చూడడం తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం శ్రమిస్తూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు.

ఇకనైనా బుద్ధి తెచ్చుకోకపోతే ప్రజలే ఇంతకన్నా ఘోరమైన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎంపీ మిధున్ రెడ్డి అవినీతి ఆరోపణలతో అరెస్టు అయితే రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం వద్ద ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎంత హంగామా సృష్టించారో ప్రజలు గమనించారన్నారు. క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం పార్టీ అని, అధినేత చంద్రబాబు నాయుడును అకారణంగా అరెస్టు చేసిన కార్యకర్తలుగాని నాయకులు గాని ఎక్కడ అలజడి సృష్టించకుండా వ్యవహరించారన్నారు. ఇప్పటికైనా లేనిపోని ఆరోపణలు మానుకుని హుందాగా వ్యవహరిస్తూ గ్రామాల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వాడపల్లి దేవస్థానం చైర్మన్‌గా ఒక నిర్ణయానికి వచ్చిందన్నారు. ఆత్రేయపరానికి చెందిన కూటమి నాయకులు ముదునూరి వెంకటరాజు పేరు ఖరారు చేయడం జరిగిందన్నారు. కొంతమంది కావాలని రకరకాల పేర్లతో వదంతులు సృష్టిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు వెచ్చ అనిల్, తోట రజిని, దొడ్డపునేని త్రినాధ రావు, నాగిరెడ్డి సత్యనారాయణ, ముదునూరి ఫణీంద్ర వర్మ, కాకిలేటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టనున్న తుమ్మల రంగారావు

**- 29 సంవత్సరాలుగా క్రీడారంగంలో ఎంతో మంది యువతకు స్ఫూర్తి తుమ్మల...**



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** మండల విద్యాశాఖ అధికారిగా జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న తుమ్మల వెంకట సత్య రంగారావు ఈనెల 31న గురు వారం ఉదయం కాకినాడ రూరల్ మండల ఎంఈఓగా పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టనున్నారు. 29 సంవత్సరాలుగా క్రీడారంగంలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎన్నో సేవలు అందించి ఎంతో మంది యువతకు స్ఫూర్తిప్రదాయకంగా నిలిచి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శిగా ఏడు సంవత్సరాల పాటు సేవలందించారు.

తుమ్మల, సౌమ్యుడుగా తోటి ఉపాధ్యాయులు, ఉన్నత స్థాయి అధికారులు అందరితోను ఆప్యాయంగా పలకరిస్తూ వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తూ తనకంటూ ప్రత్యేకతను తుమ్మల రంగారావు సంపాదించుకున్నారు. అలాంటి వ్యక్తి మండల విద్యాశాఖ అధికారిగా రావడం పట్ల మండలంలోని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

**- జాయింట్ కలెక్టర్ టీ.నిషాంతి**




**అమలాపురం, మేజర్ న్యూస్ :** సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.నిషాంతి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి, దేవాదాయ శాఖ అధికారులు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులతో కలిసి రీ-సర్వే పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేవస్థాన భూముల రీ-సర్వే ఆలస్యం కావడంపై భక్తుల నుండి ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. కేశవదాసుపాలెం, అంతర్వేది, శృంగ వరపాడు గొంది గ్రామాలలో మొత్తం 895 ఎకరాల భూమి దేవస్థానానికి చెందినదని చెప్పారు. ఇందులో 726 ఎకరాలు కొబ్బరి తోటలు, ఆక్వా చెరువులు, వ్యవసాయ భూములుగా ఉండి వివిధ రకాల అద్దెలు మరియు లీజుల ద్వారా ఆదాయం లభిస్తోందని దేవస్థానం ఈవో వెల్లడించినట్లు ఆమె పేర్కొన్నారు. మిగిలిన 139 ఎకరాలు దేవస్థానం ప్రత్యక్ష ఆధీనంలో ఉన్నాయని తెలిపారు. ఈ భూముల్లో 500 ఎకరాల రీ-సర్వే ఇంకా పెండింగ్‌లో ఉందని చెప్పారు. దేవస్థాన అధికారులతో కలిసి అద్దెలు, లీజుల చెల్లింపుల అంశాలపై కూడా సమీక్షించారు. గతంలో భూములపై వివిధ శాఖలతో నిర్వహించిన సమావేశాలు, తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు స్థితి తదితరాలను కూడా ఆమె ఆరా తీశారు. ఈ నేపథ్యంలో, రాబోయే ఆగస్టు 5న నిర్వహించనున్న రెండో సమీక్ష సమావేశానికి, భూముల మొత్తం వివరాలు, లీజు డాక్యుమెంట్లు, ఖాళీ భూముల విస్తీర్ణం, ఆక్రమణలు, గత నిర్ణయాల అమలు పరిస్థితులపై సమగ్ర నివేదికలతో హాజరు కావాలని ఆమె అధికారు లను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాజకుమారి, ఆర్డీవో కె.మాధవి, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ, సర్వే ఎ.డి. కె.ప్రభాకర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీమా యోజన ద్వారా రూ.2 లక్షలు చెక్కు అందజేత



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఖాతా దారులకు, పలువురు లబ్ధిదారులకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకంలో పేద కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి విశేషంగా సహాయం అందించింది. మంగళవారం కత్తుల మౌనికకు బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ మేనేజర్ కే.శ్రీనివాసరావు లు 2 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. బ్యాంకు ఖాతాదారుడు కత్తుల రాజశేఖర్ మద్రాసులో మృతిచెందగా నామిని భార్యకు ఈ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సిఐగా సన్యాసి నాయుడు బాధ్యతలు స్వీకారం



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం నూతనసర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఎన్ సన్యాసినాయుడు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సన్యాసినాయుడు రాజవొమ్మంగిలో సిఐగా పనిచేసి,బదిలీపై రంపచోడవరం వచ్చారు. గతంలో ఇక్కడ సిఐగా పనిచేసిన రవికుమార్ విఆర్‌కు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన నూతన సీఐ సన్యాసినాయుడుకు స్థానిక ఎస్సై వెంకట్రావు, సిబ్బంది స్వాగతం పలికారు. నూతన సీఐ సన్యాసి నాయుడు విలేకరులతో మాట్లాడు తూ రంపచోడవరం సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా గంజాయి రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటామని సిఐ పేర్కొన్నారు. అలాగే నిబంధనలను పాటించకుండా వాహనాలు నడిపేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా మహిళలు పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.

# ఇంటివద్దకే రేషన్ సరకులు పంపిణీతో వృద్ధులకు మేలు

**- లక్ష్మీపురం పంచాయతీలో వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల పంపిణీ**

**- రేషన్ పంపిణీ పరిశీలన**

**- తెదేపా ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కణితి మధు**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటివద్దకే రేషన్ పంపిణీ చేయడం వల్ల వారికి మేలు కలుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రయోజనకరమని ఎటపాక మండల తెదేపా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కణితి మధు అన్నారు. మండల పరిధిలో లక్ష్మీపురం పంచాయతీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు పౌరసరాపరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మరియు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిర్యాల శిరీష భాస్కర్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం సరుకులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కణితి మధు మాట్లాడుతూ ప్రతి నెల గ్రామాలలో ఉన్న వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ డీలర్ ద్వారా రేషన్ బియ్యం సరుకులు అందించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా అర్హర్షించదగ్గ నిర్ణయమని కనితి మధు అన్నారు. లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో ఉన్న వృద్ధులకు ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి ఇంటింటికి తిరిగి రేషన్ డీలర్ తెల్లం సీతామహాలక్ష్మి రేషన్ బియ్యం సరుకులు అందించడం అభినందనీయమని మధు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు ఉండేటి రమేష్, ఉండేటి మోహన్ రావు, తోటమల్ల వెంకటేష్, గోగులోత్ శీను, లక్ష్మీపురం పంచాయతీ పెద్దలు సొందే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలి

**– జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సుపరి పాలన అందించాలనే నేపథ్యంలో రోజువా రీగా సేకరిస్తున్న (పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్) ప్రజాసంతృప్తి స్థాయిలలో విద్యుత్ సరఫరా కూడా ఒక ప్రధాన అంశంగా ఉందని ఆ దిశగా విద్యుత్ సమస్యలపై ఏపీ ఈపీడీ సీఎల్ ఇంజనీర్లు ప్రత్యేక ఫోకస్ పెట్టి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేలా జిల్లాలో లోవోల్టేజ్ సమ స్యలకు చెక్ పెడుతూ నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఏపీఈపిడిసిఎల్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలో మండలాల వారిగా విద్యుత్ సరఫరాలో సమస్యలు పరిష్కారంపై తీసుకుంటున్న చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా తీర ప్రాంతం వెంబడి లోవో ల్టేజ్, పవర్ కట్, సమస్యలు పట్ల ఫిర్యాదులు వస్తున్నాయని, నాణ్యమైన విద్యుత్ను నిరంతరాయంగా సరఫరా చేసేందుకై, వినియోగదారుల కొరకు ప్రత్యేక విభాగం ద్వారా విద్యుత్ సరఫరా, ఆక్వా కమర్షియల్ రంగాలకు ప్రత్యేక సెక్షన్లుగా విభజించు కోవాలని సూచించారు. లేనిపక్షంలో కమర్షియల్గా ఎక్కువగా విద్యుత్ లోడ్ ఉండడం వల్ల లో వోల్టేజ్ సమస్యలు ఉత్పన్నమై గృహ వినియోగదారుల గృహోపకరణాలు చెడిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని సూచించారు. పొడవైన విద్యుత్తు లైను కొబ్బరితోటలు మూలంగా తర చుగా విద్యుత్తు అంతరాయాలు ఎదురవుతాయని అలా కాకుండా ఎక్కడికక్కడ సబ్ స్టేషనలవారీగా లైన్లో విభజించి సరఫరా చేయాలని సూచించారు. రీ వేంపడు డిస్ట్రిబ్యూషన్ సెక్షనల విధానం ద్వారా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కృషి చేయాలన్నారు. సీజన్ల వారీగా విద్యుత్ సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. లోవోల్టేజ్ పవర్ కట్ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రస్తుతం ఉన్న ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీనీ పెంచాలని, అదేవిధంగా పవర్ డిస్ట్రిబ్యూషన్ విద్యుత్తు లైన్ల నవీకరించాలని ఆదేశి ంచారు. సబ్ స్టేషన్ల వారీగా విద్యుత్ సమస్యలకు చెక్ పెట్టాలని సూచిం చారు. ఆగస్టు నెలాఖరు నాటికి విద్యుత్ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని ఆదేశిం చారు. విద్యుత్ ఉప కేంద్రాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకంపై సమీక్షిస్తూ ఎస్సీ ఎస్టీలకు యూనిట్ల ఏర్పాట్లు ప్రత్యేక చొరవ తీసుకుని యూ నిట్ల ఏర్పాటుకు ఏజెన్సీలను నియమించాలని ఆదేశించారు. దశలవారీగా ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా యూనిట్లను నెలకొల్పాలని ఆదేశించారు. పుర పాలక సంఘాలలో కార్యాలయాలు పుర పాలక పాఠశాలలు, వీధి లైట్లు పార్కులలో విద్యుత్ వినియోగానికి సంబ ంధించి ఒక చోట యూనిట్ను కౌన్సిల్ తీర్మానంతో ఆమోదించి బ్యాంకర్ల సమన్వయంతో రుణం తీసుకుని అనువైన ప్రాంతంలో పెద్ద యూనిట్లను స్థాపించాలని ఆదేశించారు. నాలుగు సంవత్సరాలలో బ్యాంకు ఋణం తీరి యూనిట్ సొంతం అవుతుందన్నారు ఆ దిశగా మండపేట కార్యాచరణ సిద్ధం చేసిందని రామచంద్రపురం, అమలాపురం, పురపాలక సంఘాలు యూనిట్ల ఏర్పాటుకు సిద్ధం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ ఎస్ఇ బి.రాజేశ్వరి, డివిజన్ మండలవారీ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## పంచాయతీలలో సంపూర్ణ పారిశుద్యం అమలుకు చర్యలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీలలో సంపూర్ణ పారిశుద్యం అమలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పెద్దాపురం డిఎల్పిఓ ఎం.బాలామణి తెలిపారు. మంగళవారం పెద్దాపురం మండలం, ఆర్.బి.కొత్తూరు గ్రామంలో తడిచెత్త, పొడిచెత్త సేకరణ పరిశీలించారు. అలాగే సంపూర్ణ పారిశుద్యనికి ప్రతీఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. సురక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణకు పంచాయతీ తీసుకుంటున్న చర్యలపై ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ శేఖర్రెడ్డి, పంచాయతీ సెక్రటరీ కె.వెంకటేష్, పారిశుద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన మెనూ చార్జీలు పెంచాలి




**పెద్దాపురం,మేజర్న్యూస్ :** మధ్యాహ్న భోజన మెనూ చార్జీలు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు చంద్రమళ్ళ పద్మ డిమాండ్ చేశారు. మంగళవారం ఎపి మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పెద్దాపురం మండల విస్తృత సమావేశం మేడిశెట్టి వెంకట కుమారి అధ్యక్షతన యాసలపు సూర్యారావు భవనంలో జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు ఉపాధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకాన్ని డొక్కా సీతమ్మ భోజన పథకంగా మార్చారు గాని నిధులు విడుదల చేయడంలో మాత్రం చాలా నిర్లక్ష్యం కనబడుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని చెబుతున్న ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన మధ్యాహ్న భోజన నిధులు విడుదల చేయడం లేదని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చార్జీలు పెంచాలని ఆమె కోరారు. అనంతరం నూతన కమిటి ఎన్నిక జరిగింది. గౌరవాధ్యక్షులుగా డి.క్రాంతికుమార్, అధ్యక్షురాలుగా మేడిశెట్టి వెంకటకుమారి, కార్యదర్శిగా కరక సుబ్బలక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా శాంతికుమారి, సత్యనారాయణమ్మ, లక్ష్మి, సహాయ కార్యదర్శులుగా రాణి, రాజ్యలక్ష్మి, నాగలక్ష్మి, తదితరులు ఎంపికయ్యారు.

# టోర్నీ, రిక్రూర్మెంట్ ర్యాలీల పటిష్ట నిర్వహణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆగస్టు నెలలో జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, హాకీ టోర్నీలను పటిష్టంగా నిర్వహించేందుకు జూలై 30 నుంచి ఆగస్టు 20వ తేదీ వరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు తెలిపారు.ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, హాకీ టోర్నీ నిర్వహణ, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, ఆయా శాఖల అధికారుల విధులపై మంగళవారం కాకినాడ కలెక్టరేట్లో డీఆర్వో వెంకటరావు.. వైద్య ఆరోగ్యం, పోలీస్, పౌరసరఫరాలు ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నుంచి 12వ వరకు జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్ షిప్, 03వ తేదీ నుంచి 20వరకు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో జరగనున్నాయన్నారు. ఈ రెండు కార్యక్రమాలను జిల్లా అధికారి యంత్రాంగం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఒకే చోట రెండు కార్యక్రమాలు జరగనున్నందున ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జూలై 30 నుంచి ఆగస్టు 20 వరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 24ఐ7 పద్ధతిలో మూడు షిఫ్ట్ లలో సంబంధిత శాఖల సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఈ కంట్రోల్ రూమ్కు సెట్రాజు సీఈవో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పర్యవేక్షణ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. అదేవిధంగా రాత్రి 10 గంటల నుంచి మురుసటి దినం ఉదయం10 గంటల వరకు భూగర్భ జల శాఖ డీడీ పర్యవేక్షణ అధికారిగా ఉంటారన్నారు. వీరికి సహాయకులుగా ఆయా శాఖల సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన వెల్లడించారు. ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, హాకీ టోర్నీలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు తమ వంతు కృషి చేయాలని డీఆర్వో వెంకటరావు అధికారులకు సూచించారు. సమావేశంలో బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ.శ్రీనివాసరావు, సెట్రాజ్ సీఈవో మల్లికార్జునరావు, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు సరఫరా చేయాలని వైస్చైర్మన్కు వినతి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్థానిక 21వ వార్డులో గత మూడు నెలల నుండి త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, వెంటనే త్రాగునీరు సరఫరా చేయడంతో పాటు బోర్ను పునరుద్దరించాలని పెద్దాపురం మున్సిపల్ వైస్చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్కు మంగళవారం ఆయన ఛాంబర్లో 21వ వార్డు ప్రజలు, వార్డు కౌన్సిలర్ గోకేడ అప్పారావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైస్ఛైర్మన్ వైస్చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ మాట్లాడుతూ వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి, బోర్ ఏర్పాటుతో పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వార్డు ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు.

## నవోదయలో ప్రారంభమైన ప్రాంతీయ కబడ్డి పోటీలు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో మంగళవారం ప్రాంతీయ కబడ్డి పోటీలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రముఖ పారిశ్రామికవేత్త మట్టే శ్రీనుబాబు పాల్గొని ఈ క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ క్రీడాకారుల మధ్య క్రీడా స్ఫూర్తిని పెంపొందించే విధంగా ఈ పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, అలాగే విద్యాలయానికి, విద్యార్థులకు ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా తనను సంప్రదించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.సీతాలక్ష్మి, తదితరులు క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, పిఇటిలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా మారిన కూనవరం టిడిపి మండల అధ్యక్ష ఎన్నిక



**కూనవరం, మేజర్ న్యూస్ :** గత కొంతకాలంగా టిడిపి మండల పార్టీ అధ్య క్షులు నియామకంలో అధిష్టానానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది కూనవరం మండలంలో 16 పంచాయితీ ఉండగా ప్రతి పంచాయతీ నుండి ఇద్దరు సభ్యులు పార్టీ ఎంపిక చేసింది అంతేకాకుండా అడ్డా హాక్ సభ్యులుగా తొమ్మిది మందిని ఎంపిక చేశారు కూనవరం మండల పార్టీ అధ్యక్షులు నియమించాలని అధిష్టానం ప్రయత్నించిన ఇక్కడున్న కొన్ని పరిస్థితులు దృష్ట్యా ఎంపిక చేయకుండా వాయిదాలు వేస్తూ వచ్చారు మంగళవారం నాడు తెలుగుదేశం పార్టీ అధిష్టా నం సభ్యుల అభిప్రాయ సేకరణ కోసం ఇద్దరు వ్యక్తులను నియమించింది వారిలో కాకినాడకు చెందిన కే శ్రీనివాస్ యాద వ్ ఏలూరుపాడు మండలానికి చెందిన గొంది నాగేశ్వరరావు లను అబ్జర్వర్లుగా నియమించారు అబ్జర్వర్లు ఇద్దరు మంగళ వారం నాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 40 మందికి పైగా కమిటీ సభ్యుల నుండి అభిప్రాయ సేకరణ చేసి అధిష్టా నానికి నివేదిక పంపిస్తామని పార్టీ వర్గాలు తెలిపాయి మండల అధ్యక్ష పదవి రేసులో ఎడవల్లి భాస్కరరావు గడ్డిపాటి ప్రసాద్ కడియం అప్పారావు ఉన్నట్లు తెలుస్తోంది ఈ కార్యక్రమానికి కూనవరం మండలం నుండి 16 గ్రామ పంచాయితీలో ఉన్న టిడిపి కార్యకర్తలు భారీ సంఖ్యలో పార్టీ కార్యాలయానికి తరలివ చ్చారు అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందని మండలంలోని రాజకీయ పక్షాలన్నీ ఎదురు చూస్తున్నాయి.

# సీలింగ్ భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలి

**-ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్**




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం్గ. రాగంపేట గ్రామంలో సర్వే నెంబర్ 204 లో ఉన్న ఎనిమిది ఎకరాలు సీలింగ్ భూమిని జడ్ .రాగంపేట, నీలాద్రి పేట కు చెందిన దళిత, ఇతర పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నీలాద్రి పేట లో ఇళ్ల స్థలాల సమస్య పై ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇళ్లులేని నిరుపేదలు పెద్ద ఎత్తున సమావేశమయ్యారు. అనంతరం ధర్నా నిర్వహించారు.ఈ సమావేశానికి పిడిఎస్యు (వి) రాష్ట్ర కార్యదర్శి కే సతీష్ అధ్యక్షత వహించగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు , జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టు యు ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు, అధ్యక్షులు మడికి సత్యం, ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు కర్నాకుల రామలింగేశ్వరరావు, ఎల్లే సత్తిబాబు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ 78 ఏళ్ళ స్వతంత్ర భారతంలో నేటికీ ఉండడానికి ఇల్లు లేక అనేకమంది ఇబ్బంది పడుతున్నారని, ఇళ్ల స్థలాలు పంపిణీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకవర్గ పార్టీలు ప్రజల ఇళ్ల స్థలాల సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించలేదని విమర్శించారు. గండేపల్లి, జగ్గంపేట మండలాల్లో నేటికీ అనేకమంది ఇళ్ల స్థలాలు లేక అద్దె ఇళ్లలోనూ, చెరువు గట్ల మీద, రోడ్డు వారన గుడిసెలలో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా గండేపల్లి మండలం జడ్. రాగంపేట గ్రామంలో 204 సర్వే నెంబర్ లో సుమారు 8 ఎకరాల సీలింగ్ భూమి నిరుపయోగంగా ఉందని, ఆ భూమిని జడ్. రాగంపేట, నీలాద్రి పేట గ్రామాలకి చెందిన దళిత, ఇతర పేదలకు మూడేసి సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు జాను, శభాష్టియన్, నాగమణి ,ఇళ్ల స్థలాలు పోరాట కమిటీ నాయకులు దూళ్ళ ఆశీర్వాదం, నందా లక్ష్మి, ఏ .వీరగనిక, రమణ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో హరిహర వీరమల్లు సక్సెస్ సెలబ్రేషన్స్

**– కేక్ కటింగ్, స్వీట్స్ పంపిణీ చేసిన రమేష్**

**జగ్గంపేట, మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ నటించిన హిస్టారికల్ మూవీ హరిహర వీరమల్లు ఇటీవల విడుదలై భారీ విజయం సొంతం చేసుకోవడంతో ఈరోజు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట నాగేశ్వరావు థియేటర్ లో సంబరాలు జరిగాయి. ముందుగా తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జనసైనికులు సినిమా చూసి అనంతరం కేక్ ను కట్ చేసి, స్వీట్స్ పంచుతూ తమ నాయకుడు పవన్ కళ్యాణ్ సినిమా భారీ విజయం చేకూరడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ హరిహర వీరమల్లు సినిమా ఘన విజయం సాధించడం చాలా ఆనందంగా ఉందని, చరిత్ర గురించి చెప్పడం సందేశాత్మక సినిమాలు తీయడం కేవలం మా పవన్ కళ్యాణ్ గారికి మాత్రమే సాధ్యమని, రికార్డు స్థాయిలో ఈ సినిమా కలెక్షన్ ల వర్షం కురిపిస్తుందని, వైసిపి నాయకులు దిగజారిపోయి సినిమాని డిజాస్టర్ అని అపోహాలు సృష్టించినా ప్రజలు సినిమా ని ఆదరించి ఘన



విజయం అందించారని ఇది వైసీపీ నాయకులకి చంపదెబ్బ లాంటిదని అన్నారు. ఇంతటి ఘన విజయం సాధించడానికి కృషి చేసిన తెలుగు రాష్ట్ర ప్రేక్షకులకు ప్రజలందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారీగా జనసైనికులు, కార్యకర్తలు, వీరామహిళలు,పవన్ కళ్యాణ్ గారి అభిమానులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ సమస్యల పరిష్కారం కోసం 0883- 2944455 గ్రివియన్స్ సెల్

**– సంక్షేమ వసతి గృహ దోమల నివారణ కోసం మండల ప్రజా పరిషత్, పంచాయతీ నిధులు ఖర్చు చేయాలి**
**– కలెక్టర్ పి.ప్రశాంతి**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** మంగళవారం బొమ్మూరు కలెక్టరేట్ వీడియో దృశ్య మాధ్యమ సమావేశ మందిరంలో అన్నదాత సుఖీభవ, తదితర అంశాలపై జిల్లా , డివిజన్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గృహ నిర్మాణం, కమాండ్ ఏరియా అభివృద్ధి, పి4 సర్వే, సంక్షేమ వసతి గృహాలు, తదితర అంశాల పై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, అన్నదాత సుఖీభవ ఫిర్యాదులపై చర్యలు తీసుకోవడం కోసం ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనర్హులైన రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో గ్రీవెన్స్ సెల్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు తిరస్కరణ కారణాలు వివరించి, సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లా గ్రీవెన్స్ సెల్ నంబర్: 0883-2944455 అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల వివరాలు ఆధార్ లింకింగ్ కీలకం అన్నారు. లబ్ధిదారుల ఖాతాల ఆధార్ లింకేజీ లేని కారణంగా డీబీటి జమ కాకపోతున్నందున, అన్ని ఖాతాలను ఆధార్‌తో అనుసంధానించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ పురోగతిపై ప్రగతి సాధించలేని మండలాల్లో ఎంపీడీవోలు, గృహ నిర్మాణ అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గృహ నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారుల నుంచి అడ్వాన్స్‌డ్ నిధులను తిరిగి తీసుకునేలా చర్యలు సూచించారు. పి 4 బంగారు కుటుంబాలపై దృష్టి పెట్టాలని , సర్వే వేగవంతం చేయాలన్నారు. మార్గదర్శులు కేవలం ఆర్థికంగా కాకుండా బంగారు కుటుంబాలకు గుర్తించిన కుటుంబాల స్థితి గతుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాల్లో మార్పు తీసుకు రావాలన్నారు. ఆయా కుటుంబాల మెరుగైన స్థితి కోసం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కోరారు. కాడా పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కమాండ్ ఏరియా పనులపై కలెక్టర్ పి ప్రశాంతి సమీక్ష నిర్వహించారు. కాలువల పూడికతీత పనుల పురోగతిపై క్షేత్రస్థాయి నివేదిక కోరారు. వర్షాకాలంలో ముంపు నివారణకు వీటిపై ప్రత్యేక దృష్టి అవసరమన్నారు.

# రూ.50 వేల విద్యా సామగ్రి పంపిణీ



**అమలాపురం,మేజర్న్యూస్ :** ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఆ ఉపాధ్యాయుడు విద్యార్థులకు రూ.50 వేలు విలువ చేసే విద్యా సామాగ్రిని తన స్వచ్ఛంద సంస్థ ద్వారా పంపిణీ చేసారు. పుల్లేటికుర్రుకు చెందిన కత్తుల ఆనందరావు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసి విజయానంద స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. ఆ సంస్థ ద్వారా మంగళవారం పుల్లేటికుర్రు పంచాయతీ పరిధిలోని నెహ్రూ నగర్, పుల్లేటికుర్రు మెయిన్, చీకట్ల వారి పేట, వ్యాగ్రేస్వరం, కొల్లి వారి పేట, కడలివారిపాలెం పాఠశాలలకు చెందిన 143 మంది విద్యార్థులకు వ్రాత పుస్తకాలు, పలకలు, పరీక్ష అట్టలు రూ.50 వేలు విలువ చేసే విద్యాసామాగ్రిని అందచేశారు. ఈ కార్యక్రమంలో డా.అంబేద్కర్ కోనసీమ జిల్లా డిసిఇబి సెక్రెటరీ అసిస్టెంట్ కమిషనర్ బీర హనుమంతరావు, ఎంఈఓ లు కె.వెంకటేశ్వరరావు, ఎం.ప్రకాష్ లు పాల్గొని విద్యార్థులకు పంపిణీ చేసారు. ఆయా పాఠశాలల హెచ్.ఎం.లు గుబ్బల శ్రీనివాసరావు, డి.వి. నారాయణ, పుల్లేటికుర్రు క్లస్టర్ జాయింట్ సెక్రెటరీ కె.వి.ఎస్.కుమార్, ఎస్ఎంసి చైర్మన్ ఎస్.వీరవేణి, ఉపాధ్యాయులు వి.వరలక్ష్మి, కే.భూలక్ష్మి, వై.ప్రియాంక, విద్యార్థుల తల్లితండ్రులు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి సీఐను మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు

**– నూతన సిఐగా గౌరీ శంకర్**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. గౌరీ శంకర్‌ను స్థానిక పాత్రి కేయులు మంగళ వారంమర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడ ఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు సిఐ గౌరీ శంకర్ తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన ఎన్.సన్యాసి నాయుడు బదిలీ పై రంపచోడవరం వెళ్లారు. కృష్ణా జిల్లా కైకలూరుకు చెందిన సిఐగౌరీ శంకర్ ఏజెన్సీ ప్రాంతంలో పని చేసిన అనుభవం ఉందన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. సర్కిల్ పరిధిలో పేకాట,గుండాట, చిత్తులాట నిర్వహించినా సారాయి తయారు చేయడం, విక్రయించడం, గంజాయి పండించడం, ట్రాన్స్పోర్ట్ చేయడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా చట్ట పరంగాశిక్షించడం జరుగుతుందన్నారు. ఎస్ ఐలు నరసింహమూర్తి, చిన్నబాబులు ఆయన వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు జి.బాలరాజు, కె శివ ప్రసాద్, భాను ప్రకాష్, రవి, ప్రభాస్ ఉన్నారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం

**– తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం నిర్వహణ**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట పట్టణం స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తు న్నారు.ఈ రోజు అన్నదానం కార్యక్రమంని జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ క్యాంటీన్‌ని ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్బంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతు గత ఎన్నికల అన్నంతరం ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రారంభించి ప్రతి మంగళవారం నిర్విరామంగా కొనసాగిస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో ,మాధపు వీరబాబు,బాలు సూరంపాలెం కురుమల్ల నాగేశ్వరావు,మరిసే రామకృష్ణ,పాట్టంశెట్టి రమేష్,గంధం శ్రీను, కనకరాజు,అరిణే రాజేష్,పాలెం బాబీ,చల్లా రాజ్యలక్ష్మి,గండికోట శ్రీను,శ్రీమన్నారా యణ,కాయల మణికంత, ముత్యాల వెంకట రాజు,డ్రిల్ మాస్టారు, ఇతరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో నిలిచిపోయిన రహదారి పనులు త్వరలోనే పూర్తి చేస్తాం

**- ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ శ్రీనివాస్**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి మండలంలో నిలిచిపోయిన రహదారి పనులు త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం స్థానిక విద్యా వనరుల కేంద్ర సమావేశపు హాల్ నందు ఎంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీవో యాదగిరిశ్వరరావు ఆధ్వర్యంలో గిరిజన సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో ఎంపీడీవో కార్యాలయం ముందు మండలంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన రోడ్లు తక్షణమే పూర్తి చేయాలనిగిరిజనులు ధర్నా ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో రెండు సంవత్సరాల క్రితం మొదలు పెట్టిన రహదారులు పనులులో కొంత స్థబ్దత ఉందనిఈ విషయం మా దృష్టిలోకి వచ్చిందన్నారు.

అద్దంకులు, పనులు ఆగడానికి ముఖ్యంగా మండల పరిధిలో ఎం జి ఎన్ ఆర్ ఈజి ఎస్ గ్రాంటులో రహదారులు పనులు నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందని వీటిలోరెండు పనులు పూర్తి కాగా మిగిలిన ఆరు పనులు వివిధ నిర్మాణాలు లో ఉన్నాయని ఉపాధి హామీ ద్వారా కొంత పేమెంట్ చేయాల్సి ఉందని రెండు వారాల్లో సీసీ పనులు మొదలు పెట్టి హెవీ రైన్ సీజన్ఆగస్టు అనంతరం సెప్టెంబర్ లో బీటీ రోడ్డు పనులు పూర్తి చేస్తామని ఈ మేరకు కాంట్రాక్టర్లతో చర్చించడం జరిగిందని ఈఈ తెలపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటలక్ష్మి, ఎంపీడీవో యాదగిరిశ్వరరావు, డిఈ గౌతమి, ప్రజా ప్రతినిధులు,గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, గిరిజన సంఘం నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో...
# భేటీ బచావో - బేటి పడావో

**- బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి**



**పిఠాపురం,మేజర్న్యూస్ :** పిఠాపురం మండలంలోని జల్లూరు గ్రామం మండల ప్రజా పరిషత్ ప్రభుత్వోన్నత పాఠశాల నందు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆదేశాలతో పిఠాపురం ప్రాజెక్ట్సిడిపిఓసిహెచ్ ఎస్కే.దుర్గాదేవి ఆధ్వర్యంలో... బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి నిర్వహించారు.ఈ కార్యక్రమంలోజిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ దుర్గారాణి మాట్లాడుతూ..బాలికలకు బాలలహక్కులు 1. జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, పాల్గొనే హక్కు లను తెలియజేశారు. లైంగిక వేధింపులు, మంచి స్పర్శ చెడు స్పర్శ, బాలల సంబంధితచట్టాలు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో బాలల హెల్ప్లైన్ 1098కి కాల్ చేయాలని సూచించారు. చైల్డ్హెల్ప్లైన్ 1098 పనితీరు గురించి వివరించి, ఈ నెంబర్కు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.అదేవిధంగా అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహ చేసినట్లు అయితే బాల్య వివాహం నిర్మూలనచట్టం ప్రకారం2 సంవత్సరాల జైలు శిక్ష రూ.1లక్ష రూపాయల జరిమానా విధించే అవకాశం ఉందన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులు మరియు అంగన్వాడీ కార్యకర్తలు ఎం.సూర్య చక్రమ్మ, కె.శాంతి లక్ష్మి, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల పై ప్రజాభిప్రాయ సేకరణ

**- అధికారులతో కలిసి పరిశీలించిన సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ**



**పిఠాపురం,మేజర్న్యూస్ :** స్మార్ట్ మీటర్ల అమర్చడంపై వినియోగదారుల అభిప్రాయం కోరేందుకు పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు, ఎలక్ట్రికల్ ఏడి లతో కలిసి సిపిఐ నాయకులు సహకారామకృష్ణ అగ్రహారం ప్రాంతంలో పర్యటించారు.

ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కాలంలో అదాని స్మార్ట్ మీటర్లు బిగింపులు మానుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలోచేపట్టిన స్మార్ట్ మీటర్ల వ్యతిరేక దశలవారి పోరాటంలో భాగంగా సోమవారం పాడా కార్యాలయంలో అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, స్మార్ట్ మీటర్లు బిగించిన అగ్రహారం లో ఇళ్లను అధికారులతో కలిసి పరిశీలించి ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నామన్నారు. ప్రజాభిప్రాయం మేరకు ఇకపై స్మార్ట్ మీటర్లు బిగింపు జరగదని అధికారులు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజల అభిప్రాయం లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజలపై భారం మోపడం అనేది చాలా అన్యాయమని, ప్రభుత్వం దీనిపై ఆలోచన చేసి స్మార్ట్ మీటర్లు బిగింపు నిలిపివేయాలని, వ్యాపార రంగంలో మీటర్లను కూడా తక్షణమే తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కౌలు రైతులు కౌలు గుర్తింపు కార్డులను తక్షణమే చేయించుకోవాలి



గండేపల్లి, మేజర్ న్యూస్ : మల్లేపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ రెడ్ల శ్రీరామ్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో ఏ డి ఏ జి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వరి నారుమడులలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ఎరువుల యాజమాన్యం గురించి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ శ్రీరామ్ మాట్లాడుతూ కౌలు రైతులు కౌలు గుర్తింపు కార్డులను తక్షణమే చేయించుకోవాలని తెలియజేశారు. ప్రతి ప్రతి రైతు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవలసిందిగా తెలియచేశారు..100% రాయితీపై మినుము మరియు గట్ల మీద నాటుకోవడానికి కందులు ఉన్నాయని అవసరమైన రైతులు రైతు సేవ కేంద్రంలోకి వచ్చి తీసుకువచ్చు అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పి చంద్రమౌళి, విహెచ్ఎ రాజ్యలక్ష్మి, వివిఏ ప్రత్యూష మరియు రైతులు పాల్గొన్నారు.

# కొత్తపేట నియోజకవర్గంలో 'బాబు షూరిటీ మోసం గ్యారంటీ' కార్యక్రమం

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిర్ల జగ్గిరెడ్డి**



**రావులపాలెం,మేజర్న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగాజరుగుతున్న ""బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమం మంగళవారం కొత్తపేట నియోజకవర్గంలో రావులపాలెం మండలంలో మండల బూత్ మేనేజర్ కర్రి గోవింద కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండలం నూతన మండల కన్వీనర్గా బొక్కా కరుణాకర్ని నియమించటం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, ఆయనతో పాటు కొత్తపేట నియో జకవర్గ పరిశీలకులు సిరిపురపు శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, ఎంపీపీ, ప్రజాప్రతినిధులు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

# గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను శుభ్రం చేయించండి

**- టిడిపి నాయకులకు విన్నవించుకున్న డాక్టర్ నరేష్**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, గ్రామ టిడిపి నాయకులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ కు, నాయకులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నరేష్ హాస్పటల్ కు ఓపి బాగా పెరిగిందని హాస్పిటల్ కి జనం బాగా వస్తున్నారని, సరిపడే మందులు ఇంజక్షన్లు వస్తున్నాయని తెలియజేశారు.ప్రహరీ లేకపోవటం వలన రాత్రిపూట అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాగే తుప్పలు బాగా పెరగడం వల్ల పాములు రావడానికి అవకాశం ఉందని, వర్షం పడినప్పుడు రోడ్డు లేకపోవడం వలన రోగులు లోపలికి రావడానికి నానా అవస్థలు పడుతున్నారని నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఫోన్లో ఎండిఓ ని అలాగే ఏపీఓ ని సంప్రదించి తుప్పలు తొలగించడానికి పురమాయించడం జరిగింది. మొదటిగా రాకపోకలకు ఇబ్బంది లేకుండా అవసరమైన గ్రావెల్ ను వెంపాటి సతీష్ పోయిస్తానని హామీ ఇచ్చారు. ప్రహరీ నిర్మించడానికి అవసరమైన నిధులను మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన రావు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూని అడుగుతానన్నారు.

ఈ కార్యక్రమంలో గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ పోతుల బుల్లి దొర, వెంపాటి రాజు, వెంపాటి సతీష్, పైల వెంకన్న, మాచిన బాబురావు, పసుమర్తి సుబ్రహ్మణ్యం,ఏక పరదేశి నాయుడు,పెనుగాడి నాగరాజు కొమ్ముకూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో మంత్రి కందుల దుర్గేష్ను కలిసిన నిడదవోలు వాసులు



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** తిరుమలలో పర్యటిస్తున్న పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను శ్రీవారి సేవ నిమిత్తం తిరుమలకు వచ్చిన నిడదవోలుకు చెందిన ఓ మహిళా బృందం కలిసింది. ఈ సందర్భంగా తిరు మల లో తోటి యాత్రికులకు నిస్వార్ధంగా ఉచిత సేవను అందిస్తూ అధ్యాత్మిక భావంలో మునిగి తేలుతున్న నిడదవోలుకు చెందిన మహిళా బృందాన్ని మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు.ఈ సందర్భంగా వారు ఆనందం వ్యక్తం చేశారు.లక్షలాదిగా తిరుమలకు తరలివచ్చే భక్తులం దరూ స్వచ్ఛంద సేవలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు మూలవిరాట్కు నిర్వహించే ప్రసిద్ధమైన అర్చనసేవలో పాల్గొన్న అనంతరం తిరుమల నుండి పాపవినాశనం వెళ్లే దారిలో వేణుగోపాల స్వామి ఆలయాన్ని కుటుంబసమేతంగా మంత్రి దుర్గేష్ దర్శించుకున్నారు. తిరుమల వేంకటేశ్వర స్వామి చెంతన నిర్వహించిన సేవలో పాల్గొనడం తనకు కలిగిన అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కు తితిదే అధికారులు ఘన స్వాగతం పలికారు.